ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 13.03.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి సామాజిక్ ఉత్థాన్ అండ్ రోజ్ గార్ ఆధారిత్ జన కళ్యాణ్ పిఎం సూరజ్ జాతీయ పోర్టల్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభించారు.
2. భారత- మారిషస్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టపరుచుకునేందుకు వీలుగా నాలుగు అవగాహన ఒప్పందాలపై ఈరోజు సంతకాలు జరిగాయి.
3. పిబి శబ్ద్ పేరుతో రూపొందించిన ప్రసారభారతి దృశ్య, శ్రవ్య వార్తా సేవను సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఈరోజు ప్రారంభించారు.
4. రష్యా అణు యుద్ధానికి సాంకేతికంగా సిద్ధమని , అమెరికా ఉక్రెయిన్ కు తన దళాలను పంపితే అది యుద్ధానికి ప్రేరేపణే నని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పశ్చిమ దేశాలను హెచ్చరించారు.

## EVE PM - SURAJ (EARLY)

ప్రధానమంత్రి సామాజిక్ ఉద్థాన్ అండ్ రోజ్ గార్ ఆధారిత్ జన కళ్యాణ్ పిఎం సూరజ్ జాతీయ పోర్టల్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభించారు. అణగారిన వర్గాలకు చెందిన లక్ష మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణ సదుపాయాన్ని ఆమోదించారు. షెడ్యూల్ కులాలు, వెనుకబడిన తరగతులు, పారిశుధ్య కార్మికులతో సహా బడుగు వర్గాలకు చెందిన ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో ప్రధానమంత్రి దృశ్య మాధ్యమం ద్వారా ముచ్చటించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 470 జిల్లాలలోని వివిధ ప్రభుత్వ పథకాల లబ్ది పొందుతున్న సుమారు 3 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యాంత్రీకృత పారిశుధ్య రంగంలోని మురుగునీటి కాల్వలు, సెప్ టిక్ ట్యాంకుల్లో పని చేస్తున్న వారికి ఆయూష్మాన్ హెల్త్ కార్డులు, పిపిఈ కిట్లను నరేంద్రమోదీ పంపిణి చేశారు.

NSD

**PRESIDENT -MAURITIUS VISIT**

భారత- మారిషస్ దేశాల మధ్య ఆర్థిక సేవలు , ప్రభుత్వ సర్వీసులు , పన్నులు, విచారణ సంస్థల రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టపరుచుకునేందుకు వీలుగా నాలుగు అవగాహన ఒప్పందాలపై ఉభయ దేశాలు ఈరోజు సంతకాలు చేశాయి. మారిష్యస్ నేషనల్ అసెంబ్లీలో ఉభయ దేశాల మధ్య ప్రతినిధి స్థాయి చర్చలు జరిగాయి.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , మారిషస్ ప్రధానమంత్రి ప్రవీణ్ కుమార్ జగన్నాథ్ ల సమక్షంలో సమావేశం జరిగింది. భారత్ సహకారంతో నడుస్తున్న 14 చిన్న అభివృద్ధి ప్రాజెక్టులను ఉభయ దేశాల అధినేతలు లాంఛనంగా ప్రారంభించారు. మన దేశం సహాయంతో నెలకొల్పే న్యూ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీకి శంకుస్థాపన చేశారు. మారిషస్ లో పర్యటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈరోజు మూడవరోజు ఆప్రవాసి ఘాటును , ఇంటర్ కాంటినెంటల్ స్లేవరి మ్యూజియం నూ సందర్శించారు. ఆ ప్రవాసి ఘాటుకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని మా విలేకరి తెలిపారు. పోర్టులూయిస్ లో 1849లో మన దేశం నుంచే కాకుండా పలు ఆఫ్రికా ఆసియా దేశాల నుంచి వచ్చే కార్మికులు అక్కడ మొదటిసారి దిగారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తమ పర్యటనలో

భాగంగా పలుచోట్ల ప్రసంగిస్తూ భారతీయ వలస కార్మికులు మారిషస్ ఆర్థిక అభివృద్ధికి చేసిన కృషిని ప్రస్తావించారు.

NSD

**CABINET**

ఢిల్లీ మెట్రో నాలుగో దశ కింద మరో రెండు కారిడార్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఈరోజు ఆమోదం తెలిపింది. సమాచార , ప్రసారశాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ కేంద్ర మంత్రిమండలిలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. రెండు కారిడార్లకు దాదాపు 8,400 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని , కేంద్ర ప్రభుత్వంతో పాటు అంతర్జాతీయ సంస్థల నుంచి సేకరించడం జరుగుతుందని చెప్పారు. లాజ్ పత్ నగర్- సాకేత్ జి బ్లాక్ మెట్రో రైల్ 8.3 కిలోమీటర్ల దూరం ఉంటుందని, ఈ మార్గంలో 8 స్టేషన్లు ఉంటాయని, సిల్వర్, మజెంటా, పింక్, వైలెట్ లైన్లను అనుసంధానం చేస్తుందని అనురాగ్ సింగ్ ఠాకూర్ వివరించారు. 12 కిలో మీటర్ల దూరం ఉండే ఇందర్లోక్ నుంచి ఇంద్రప్రస్థ మెట్రో గ్రీన్ లైన్ కు ఎక్స్టెన్షన్ అని తెలిపారు. ఈ మార్గంలో ఎనిమిది స్టేషన్లు ఉంటాయని , రెడ్, ఎల్లో, మజంట, వైలెట్, బ్లూ, ఏర్పోర్ట్ ఎక్స్ ప్రెస్ లైన్లను అనుసంధానం చేస్తుందన్నారు. భారత - భూటాన్ దేశాల మధ్య పెట్రోలియం , ఆయిల్ ఇతర ఉత్పత్తులకు సంబంధించి చేసుకున్న ఒప్పందాన్ని కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది. భారత-భూటాన్ దేశాల మధ్య ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని , ఇరు దేశాల మధ్య ఆర్థిక , వాణిజ్య సంబంధాలు పెరుగుతాయని కేంద్రమంత్రి చెప్పారు. భారత, భూటాన్ల మధ్య ఇంధన సామర్థ్యం , సంరక్షణ చర్యలకు సంబంధించిన మరో అవగాహన ఒప్పందంపై కూడా కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.

NSD

**ADD CABINET**

ఆహార భద్రతా రంగంలో భారత- భూటాన్ దేశాల మధ్య సహకారానికి సంబంధించి కుదుర్చుకున్న మరో ఒప్పదాన్ని కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది. భూటాన్ ఆహార ఔషధ ప్రాధికార సంస్థ బీఎఫ్డీఏ- మన ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ FSSAI మధ్య ఈ ఒప్పందం కుదిరింది. గత నెల 13న భారత యూఏఈ లు సంతకాలు చేసినఅంతర ప్రభుత్వ

ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ ఐ జి ఎఫ్ ఎ కు సంబంధించిన ఒప్పందానికి కూడా కేంద్రమంత్రి ఆమోదం తెలిపింది.

NSD

**MHA-HYDERABAD LIBERATION DAY**

సెప్టెంబర్ 17న ప్రతి సంవత్సరం హైదరాబాద్ సంస్థాన విమోచన దినాన్ని నిర్వ హించాలని నిర్ణయిస్తు కేంద్ర హోం శాఖ అధికారిక నోటిఫికేషన్ నిన్న విడుదల చేసింది. హైదరాబాదు విమోచన పోరాటంలో నేలకొరిగిన అమరవీరులను స్మరించేందుకు , యువతలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు హోం శాఖ వివరించింది. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్రం వచ్చినా నిజాం పరిపాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానానికి 13 నెలల వరకు స్వాతంత్రం రాలేదు. ఆపరేషన్ పోలో పేరుతో పోలీసు చర్య జరిగిన తర్వాత 1948 సెప్టెంబర్ 17న సంస్థానం నిజాం నుంచి విముక్తమైంది. ఈ ప్రాంతపు ప్రజల చిరకాల అభీష్టాన్ని నెరవేరుస్తూ సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినంగా జరపాలని నిర్ణయించినట్టు హోంశాఖ వివరించింది.

NSD

**SHAH - HYDERABAD LIBERATION DAY**

హైదరాబాద్ విమోచన పోరాటంలో పోరాట యోధులను సంస్కరించుకునేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవాన్ని జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు హోం మంత్రి అమిత్ షా చెప్పారు. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు మహోన్నత త్యాగాలు చేసిన సమరయోధులకు ఈ నిర్ణయం తగిన నివాళిగా నిలుస్తుందని సామాజిక మాధ్యమంలో తెలిపారు.

NSD

**REV THAKUR-PRASAR BHARATI**

పిబి శబ్ద్ పేరుతో రూపొందించిన ప్రసారభారతి దృశ్య, శ్రవ్య వార్తా సేవను సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఈరోజు ప్రారంభించారు. కొత్త రూపు కల్పించిన ఆకాశవాణి న్యూస్, డిడి న్యూస్, వెబ్ సైట్లను, న్యూస్ ఆన్ ఏఐఆర్ మొబైల్ యాప్ ను కూడా కేంద్ర

మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శబ్ద్ వార్తా సేవలను ఏడాది పాటు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. 50 విభాగాల్లో దాదాపు అన్ని భారతీయ భాషల్లో వార్తా కథనాలను అందిస్తామని అన్నారు. ఈరోజు ప్రసారభారతికి చారిత్రాత్మక దినమని తెలిపారు.

NSD

**COAL -PM GATI SHAKTI**

పీఎం గతి శక్తి కి సంబంధించి బొగ్గు రంగంలో బృహత్ ప్రణాళికను ఆ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు కొత్త ఢిల్లీలో విడుదల చేశారు. బొగ్గు రంగంలో భౌగోళికంగా లభ్యమవుతున్న వనరులను వివరంగా ఇందులో పేర్కొన్నారు. పి ఎం గతి శక్తి కేంద్రీకృత పోర్టల్ లో బొగ్గు శాఖ పుటల్లో ఈ ప్రణాళిక పొందుపరిచారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ మౌలిక సదుపాయాల ప్రణాళిక, నిర్వహణ కు సంబంధించి మన విధానంలో ఈ చర్య గణనీయమైన దశను సూచిస్తుందని తెలిపారు. బొగ్గు శాఖ కార్యదర్శి అమృతలాల్ మీనా మాట్లాడుతూ పీఎం గతి శక్తి జాతీయ బృహత్ ప్రణాళిక బొగ్గు రంగంలోని వారందరికీ కీలకమైన సమాచారాన్ని అందించి , కార్యకలాపాల్లో ప్రణాళిక , కార్యాచరణకు దోహదపడుతుందని తెలిపారు.

NSD

**KARNATAKA -PM RALLIES**

ఈనెల 16, 18 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్ణాటకలో రెండు బహిరంగ సభలో పాల్గొంటారు. బిజెపి రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి , శాసనసభ్యుడు సునీల్ కుమార్ బెంగళూరులో ఈరోజు విలేకరులకు ఈ విషయం తెలిపారు. ఈనెల 16న ప్రధానమంత్రి కలబురిగిలో జరిగే సభలో పాల్గొంటారని , ఈనెల 18న శివమొగ్గలో మరో ర్యాలీలో పాల్గొంటారని వివరించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా , హోం మంత్రి అమిత్ షా , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వంటి బిజెపి ప్రముఖ నాయకులు రాగల కొన్ని రోజుల్లో కర్ణాటకలో పర్యటిస్తారని తెలిపారు.

NSD

**PUTIN-UKRAIN**

రష్యా అణు యుద్ధానికి సాంకేతికంగా సిద్ధమని, అమెరికా ఉక్రెయిన్ కు తన దళాలను పంపితే అది యుద్ధానికి గణనీయమైన ప్రేరేపణ గానే భావిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పశ్చిమ దేశాలను హెచ్చరించారు.

NSD

**SB SSP-I 13.03.2024**

**EVE PM - SURAJ (EARLY)**

Prime Minister Narendra Modi today launched the 'Pradhan Mantri Samajik Utthan and Rozgar Adharit Jankalyan' (PM-SURAJ) national portal and approved credit assistance for one lakh entrepreneurs from disadvantaged communities. He also interacted with the beneficiaries of various government schemes benefiting marginalised groups, including Scheduled Castes, Backward Class and sanitation workers through video conference. The programme witnessed the participation of about three lakh beneficiaries of various government schemes from disadvantaged groups from over districts 470 across the country. The Prime Minister also distributed Ayushman health cards and PPE kits to sewer and septic tank workers under the National Action for Mechanised Sanitation Ecosystem (NAMASTE).

<><>DURGESH/1656 HRS

**SB SSP-I 13.03.2024**

**SHAH - HYDERABAD LIBERATION DAY**

Union Home Minister Amit Shah has said that the Government has decided to celebrate the 17th of September every year as Hyderabad Liberation Day in honour of the martyrs of the Hyderabad Liberation Movement. He said, the decision is a befitting tribute to the freedom fighters and the martyrs who made supreme sacrifices to remain a part of Bharat by liberating the Hyderabad region from the atrocious Nizam rule. In a social media post, Mr Shah said, today is a historic day and the decision will ignite the flame of patriotism among the youth and immortalise our icons of the freedom movement.

<><>DIPENDRA/1719 HRS

**SB SSP-I 13.03.2024**

**CABINET**

The Government today approved two corridors of Delhi Metro Phase IV. Briefing media in New Delhi after the Cabinet meeting today, Information and Broadcasting Minister Anurag Singh Thakur said, the total project cost of the two corridors will be 8400 crore rupees which will be sourced from the Government of India, Government National Capital Territory of Delhi and international funding agencies. He said, the Lajpat Nagar-Saket G Block metro line will be 8.3 kilometres, will have eight Stations and will connect Silver, Magenta, Pink and Violet Lines. Mr Thakur said, the 12 kilometres long Inderlok to Indraprastha Metro line of the Delhi Metro will be an extension of the Green line. He said, it will have ten stations and will provide interchange with Red, Yellow, Magenta Violet, Blue and Airport Express lines.

The Delhi Metro is already constructing a network of 65 kilometres as part of its fourth phase of expansion. These new corridors are expected to be completed by March 2026 in stages. Presently, the DMRC operates a network of 391 kilometres consisting of 286 stations. The Delhi Metro is now one of the fastest-growing Metro networks in the world.

The Cabinet also gave its approval to the signing of a Memorandum of Understanding (MoU) between the Government of India and the Royal Government of Bhutan on the General Supply of Petroleum, Oil, Lubricants and related products from India to Bhutan. It aims to benefit India and its citizens with improved economic and commercial linkages with Bhutan irrespective of any gender, class or income bias, particularly in the area of the hydrocarbon sector. The Cabinet also approved the signing of a Memorandum of Understanding between India and Bhutan on extending cooperation in the field of Energy Efficiency and Energy Conservation Measures.

The MoU was signed between the Bureau of Energy Efficiency, Ministry of Power, Government of India and the Department of Energy, Ministry of Energy and Natural Resources, Royal Government of Bhutan. As part of this MoU, India aims to assist Bhutan in enhancing energy efficiency in the household sector by promoting a star labelling programme developed by the Bureau of Energy Efficiency. The formulation of building codes, to suit the climate condition of Bhutan, will be facilitated based on India's experience.

**KARNATAKA-PM RALLIES**

Prime Minister Narendra Modi is scheduled to address two public rallies in Karnataka. BJP State General Secretary and MLA Sunil Kumar has informed media persons in Bengaluru today that the Prime Minister will address a public rally in Kalburgi on the 16th of March and another in Shivamogga on the 18th of March. Sunil Kumar also informed that BJP National President J P Nadda, Home Minister Amit Shah, and Uttar Pradesh Chief Minister Yogi Adityanath will be among the BJP leaders scheduled to visit Karnataka in the next few days. Speaking about the announcement of candidates for the Lok Sabha election, he informed that the first list of candidates of Karnataka is likely to be announced tonight or tomorrow. Meanwhile, Karnataka State Congress President and Deputy Chief Minister D K Shivakumar said today that Guarantee programmes of the State Government are welcomed by the people and that Congress is likely to win over 20 MP seats in the State.

<>Sudhindra/Bengaluru/MAIL/1546 hrs.

PKG /SK FSP-I 12.03.20224

**FUR REV DAY. PRESIDENT- MAURITIUS VISIT**

India and Mauritius have decided to further strengthen their bilateral relationship in sectors including Financial Services, Civil Services, Taxation, and Investigating Agencies by signing four MoUs. A delegation level talks was held between India and Mauritius today in the National Assembly of Mauritius. The meeting was held in the presence of President Droupadi Murmu and Prime Minister of Mauritius Pravind Kumar Jugnauth. During the meeting, President Droupadi Murmu and Prime Minister of Mauritius Pravind Kumar Jugnauth jointly e-inaugurated 14 small Development India assisted Projects. Both the leaders also e-unveiled of foundation stone for the New Forensic Science Laboratory funded by India.

Earlier, on the third and last day of her official visit, President Droupadi Murmu visited the Aapravasi Ghat and the Intercontinental Slavery Museum. Our correspondent reports that the Ghat holds a significant importance in the history of Mauritius. This Ghat is located in Port Louis and this was an immigration depot built in 1849 to receive indentured labourers from India and several other African and Asian countries. These labourers used to work in the island’s sugar estates. The site was declared a national monument in 1987 and was renamed from immigration Depot to Aapravasi Ghat. The Intercontinental Slavery Museum commemorates the contributions of hundreds of thousands of

Africans and Asian slaves to the Mauritian colonial economy and society. During her visit, President Murmu continuously highlighted the importance and contributions made by the indentured labourers in the economic upliftment of Mauritius. President Droupadi Murmu will also visit Ganga Talao. This Talao holds a special cultural, geological, natural, religious and spiritual significance in the lives of Mauritians especially among the Hindu community. During the holy week of Maha Shivratri, nearly four lakh pilgrims from different countries visit Ganga Talao to offer prayers to Lord Shiva.

**<><> Bhupendra/Mauritius/ 1358**

**SB SP-II 13.03.2024**

**PUTIN UKRAINE**

Russian President Vladimir Putin warned the West today that Russia is technically ready for nuclear war and if the U.S. sent troops to Ukraine it would be considered a significant escalation of the war. Speaking to state media, Mr. Putin said the nuclear war scenario, however, is not imminent. The statement comes after US President Joe Biden announced a $300 million emergency weapons package to Ukraine yesterday and days before the upcoming election in Russia which is certain to give President Putin another six years in power. The war in Ukraine has triggered the deepest crisis in Russia's relations with the West since the 1962 Cuban Missile Crisis.

**HR/PKM/PU/NET/1611 HRS**

**SB :: LAXMI SSP-I 13.03.2024**

**HARYANA-CM RESIGNATION**

Former Haryana Chief Minister Manohar Lal today resigned as a legislator from the Karnal seat. He announced his resignation in the House during the Special Session of the Haryana Assembly. Ha added that whatever duty assigned by the party leadership, will be fulfilled with with more dedication.

<>Ashwani Kumar Sharma/Chandigarh /MAIL/1609 hrs.

**SB SSP-I 13.03.2024**

**COAL-PM GATI SHAKTI**

Coal Minister Pralhad Joshi released PM Gati Shakti's National Master Plan for the coal sector in New Delhi today. This plan aimed at offering in-depth insights into the coal sector through the geospatial layers available on the Ministry's page of PM Gati Shakti's centralised portal. Addressing the occasion, Mr Joshi said this initiative marks a significant shift in our approach to planning and executing infrastructure projects. He said, this comprehensive geographic information systems (GIS) based platform brings together various ministries to facilitate synchronized planning for the movement of people, goods, and services. He said, it leverages knowledge, technology, and innovation to drive economic growth and development. Secretary of Ministry of Coal Amrit Lal Meena said that the release of PM Gati Shakti NMP will empower all stakeholders with crucial information for planning and executing activities within the coal sector. He added that this initiative aligns with the vision of 'Atmanirbhar Bharat' by promoting cost efficiencies, minimising disruptions, and fostering inclusive growth.

**<><>PALLAVI/1638 HRS**

**SB SSP-I 13.03.2024**

**REV THAKUR-PRASAR BHARATI**

Information and Broadcasting Minister Anurag Singh Thakur today launched PB-SHABD (Prasar Bharati - Shared audio-visuals for Broadcast Dissemination), a news-sharing service from Prasar Bharati in New Delhi. He also launched revamped websites of Akashvani News and DD News and updated News on the Air mobile app. Speaking on the occasion, Mr Thakur said that the SHABD service is being offered free of cost for the first year as an introductory offer and will provide news stories in all major Indian languages across fifty categories. He said, today was a historic day for the information and broadcasting sector of the country. Mr Thakur said that over the years, Prasar Bharti has cultivated an elaborate network of news gathering and news delivery to every corner of the country in every regional language. The Minister said that All India Radio has continued to remain immensely relevant in the age of extensive mobile connectivity and is still a source of accurate information about government schemes and policies.

**SB SSP-I 13.03.2024**

**INDIA - ITALY DEFENCE COMMITTEE**

The 10th India-Italy Joint Defence Committee meeting was held in

New Delhi today. During the meeting, both sides discussed a wide range of defence industrial and military cooperation issues. They also exchanged views on the Indo-Pacific and the security situations. Defence Secretary Giridhar Aramane and Italian Secretary General of Defence and National Armament Director Lt Gen Luciano Portolano co-chaired the meeting. The focus of the meeting was to enhance defence-industrial cooperation.

India and Italy had signed an agreement on defence cooperation in October last year during the visit of Raksha Mantri Rajnath Singh to Italy. During the meeting, both sides discussed ways and means to bring the defence companies of both countries together for joint projects, including for co-production in India. The Defence Secretary suggested integration of Indian vendors in the global supply chains of Italian defence companies to bring value to both sides and improve supply chain resilience.

**<><>DIPENDRA/1731 HRS**